The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు దక్కన్

103324

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ } ఫా. శ. ౧౫౦౩ అంగీరసనామ సం॥ర శ్రావణ బ॥ ౭ బుధవారము 24-8-32 { సంచిక ౩౧

మేయోకన్య

మేయోకన్య మరల స్కాట్లాండును గూర్చి వ్రాయుటకు పూనుకొనెనా యని ప్రశ్నించుచున్నారు. అదివరకు ఫిలిప్పైన్సును గూర్చి ఒక గ్రంథము వ్రాసెను ఇక స్కాట్లండును గూర్చి వ్రాయదలచి అచటికేగి సంగతులను సత్కరించుచున్నదనియు ఈమె వాల్కిరుదగ్గర న్యూబాటిల్ లో లోథియను ప్రభునితో వాసవ మేర్పరచుకొన్నదనియు డెయిలీ మెయిలు పత్రిక ప్రకటించుచున్నది.

జె. ఎం. సేనుగుప్తగారి ఆరోగ్యము

గుప్తగారు మహింద్రదాసుగారికి

తంతివార్త నంపుట

మీ యారోగ్య మెటు లున్నదో తెలుపవలెనని మహింద్రదాసుగారు జె ఎం సేనుగుప్త గారికి తంతివార్త నంపిరి

మీకు వందనములు. ఇంత త్వరలోనే అపెండిసిటీసును కలుగునట్టి సూచనలేవియును లేవు ప్రవేశించినప్పటినుండి నాకు నొప్పి వచ్చినప్పుడు అది అపెండిసిటీసుకు సంబంధించినదై యుండవచ్చునేమోయని జయిలు, డాక్టరులు ఊహించిరి. కాని యిప్పుడు నా కట్టిబాధయును లేదు నేను నా కలవాటైన ఆహారమును తినుచున్నాను అని సేనుగుప్తగారు మరల దాసుగారికి తంతివార్త నంపిరి

నిరుద్యోగ పరిష్కారము

నల్లమందు తిని ఆత్మహత్యగావించుకొనుట

కొండపల్లి రాత్రి భూపతిరాయి దేవు అను యువకుడు రాత్రి నిద్రించువేళ నల్లమందు తిని ఆత్మహత్య గావించుకొనెను అతడు చనిపోవుటకు ముందు తాను ఆత్మహత్య గావించుకొనినట్లు ఉత్తరమొకటి వ్రాసియుంచెను. ఇతడు కొంతకాలమునుండి యుద్యోగము లేకుండెను.

భర్తను హత్యగావించుట

వేరొక వివాహ మాడదలచినందున

దక్షిణ మలబారు జిల్లాయందు కక్కోడు గ్రామమున ఒక స్త్రీ తన భర్తను చంపిన నేరమునకై జిల్లాజడ్జిగారిచే యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్ష విధించబడెను. బమ్మ్యమ్మ అను నామెకు పలువురు బిడ్డలుగలరు కాని భర్త వేరొక స్త్రీని వివాహమాడ దలచినందున అతని హత్య గావించెనని నేరము

పోష్టుమాస్టరు మీద చార్జి

౧౭౦ విలువగల ౩ నోటుయార్డర్లు

అపహరించినందులకు

తిరుక్కలూరులోని బ్రాంచి పోష్టుమాస్టరు అగు ముత్యాలుపిళ్లెగారు ౧౭౦ రూ విలువగల ౩ మనియార్డరులను అపహరించిరి అందుచే ఐ పి కో. ౪౦౯, ౪౭౭ సెక్షనుల ప్రకారము వీరిని తిరుకచ్చూరు సబ్ మేజస్ట్రేటుగారు చార్జిచేసిరి

గుజరాత్ రాష్ట్రము

బోర్సద్ నియంతలకు ఖైదు శిక్షలు

గాంధీజీ ఉత్సవములలో పాల్గొనినందులకు బోర్సదు పట్టణము యొక్క ౧౨వ నియంతయగు శివభాయ్ రంచూభాయి పటేలుగారిని ౧౩వ నియంతయగు చగన్‌భాయి మూల్జీభాయి పటేలుగారిని ౩ నెలల కఠిన శిక్ష, ౨౦౦ రూపాయిలు జరిమానా లేక ౬ నెలలు అధిక శిక్ష విధింపబడిరి.

నాడియాడ్ కాంగ్రెసు వాదుల అరెస్టు

కాంగ్రెసు సేవకదళ శ్రీకాభాయి కుశాల్‌భాయి దేశాయి నేడుదయము అనుమానముపై అరెస్టుచేయబడెను. నాడియాడు యొక్క ౩౨వ నియంతయగు మగన్‌భాయి బాబుభాయి పటేలుగారును, మరి ౧౧ మందియు లార్డ్ రోజు ఉత్సవముల సందర్భమున అరెస్టుచేయబడిరి.

ఆగస్టి పిక్కార్డుగారు

గగనమండలమున పదిమైళ్లకు పైగ విమానమున యెగురుట

బెల్జియం దేశపు శాస్త్రవేత్త, అగస్టి పిక్కార్డు గారు గగనమండలమునకు యెగురుటకై విమానమున యెగురుచున్నాడని సమాచారము వెలువడినది. ప్రజలు చూచుటకై వైమానికాశయమునకు వచ్చియుండిరి. సదరు ప్రయత్నమునకై పిక్కార్డుగారు యేర్పాటులు సన్నాహము లొనరించిరి. ౩౬ గంటలవరకు సరిపోవు తినుబండారములను, పిట్టలు, నారింజపండ్లు, రొట్టె, మున్నగు వస్తువులను పిక్కార్డుగారు జాగ్రత్తపరచిరి. మరియు ప్రాణవాయువును కూడ వీరు ఒక డబ్బాలో నిలువచేసికొని తమ వెంట దీసికొని పోవుటకై యేర్పాటు జేసిరి. వారి వెంట మరికొంత చిన్నవిమానములను కూడ వారు తీసుకొనిపోవుటకున్న అపాయములు కలుగుచో తోడ్పడగలందులకై మాక్ కాసిన్స్ అను డాక్టరు గారిని కూడ వెంటబెట్టుకొనుచున్నాడు. యేర్పాటులను గావించిరి పిక్కార్డుగారు వారి భార్యవద్దను, అయిదుగురు పిల్లలవద్దను సెలవు గైకొని వారి విమానమున ప్రయాణము మొదలుపెట్టిరి. విమానము మొదట ఉత్తరదిక్కున పిమ్మట దక్షిణదిక్కున తిరిగి అంతర్ధానమయ్యెను. పిక్కార్డుగారి వద్దనుండి వచ్చిన వార్తలనుబట్టి మధ్యాహ్నమువరకు విమానప్రయాణము తెలిసియేయున్నది. ౧౬-౫౦ నిమిషములు అవగా సుమారు ౧౦-౫ మైళ్ళ యెత్తువరకు యెగిరినట్లున్ను అప్పటి కింకను యెక్కువగా నున్నదనియు, యెలెక్ట్రిక్ సంబంధమున కావలసినవ్వనేమో యను కారణముచే, త్వరలో వారు క్రిందకు దిగనున్నారనియు పిక్కార్డుగారి వద్దనుండి సమాచారములు తెలియవచ్చినవి. సూర్యకిరణములలో కాస్మిక్ రేస్ అను వాటిని గూర్చి పరిశోధనను సలుపుటకై పిక్కార్డుగారు కృషిసల్పుచున్నారనియు, యిట్టి కాస్మిక్ కిరణములు నవిశాస్త్రదర్శనకు సంబంధించియే యున్నదని పిక్కార్డుగారు దలంచుచున్నారనియు తెలియుచున్నది.

ఇదివరలో పిక్కార్డుగారు యెగిరిన యెత్తుకన్న వారు యూర్ధ్వగామిగ పందొమ్మిది మైళ్ల యెత్తువరకు యెగిరియుండిరి. విమానము దారిలో కొంచెము చెడినదనియు, ప్రయాణీకులకు అపాయమేమియు కలుగలేదనియు, యెక్కువ చలిగల ప్రదేశమునుండి తొందరలో యెక్కువ వేడిమిగల ప్రదేశమున దిగుటచే ప్రయాణీకులు అలసట చెందియుండిరనియు, వైమానిక ప్రయాణపు ఫలితములను గూర్చి పిక్కార్డుగారు స్పష్టపరచెదరని తెలియుచున్నది. సదరు ఫలితములు త్వరలో బైటకు రాగలవు. గార్డానరస్సునకున్న సెన్‌జానో అను ప్రదేశమున పిక్కార్డుగారు తమ విమానమును దింపిరని తెలియుచున్నది.

గుంటకల్లు

స్త్రీలకు శిక్ష

శ్రీమతులు గొల్లమూడి వెంకటమ్మ వాసిరెడ్డి వెంకాయమ్మ గార్లు 2 దినముల క్రిందట గుంటకల్లులో అరెస్టు కాబడి గుత్తి సబ్ జెయిలు [illegible]లో వుంచబడి యుండిరి. అందుపై శ్రీమతి గొల్లమూడి వెంకాయమ్మ మాత్రమే నాలుగు నెలల కఠినశిక్ష విధింపబడి వేలూరు జెయిలుకు పంపబడెను. శ్రీ వాసిరెడ్డి వెంకాయమ్మగారు క్షమాపణకోరుకొనుటచే విడుదల కాబడిరి.

అండమానులకు రాజకీయ ఖైదీలు

మొదటిబృందము పంపిరి

అండమానులకు పంపబడనున్న రాజకీయ ఖైదీలను పరీక్షించుటకు నిన్నటి దినమున [illegible] అనుమతి ఒసగబడెనని లిబర్టీ పత్రికకు తెలియుచున్నది. మొదటి బృందము 24 గురు ఖైదీలు నేడు సాయంకాలము పంపబడిరి. వీరిలో చిటగాంగు ఆయుధముల దోపిడికేసు, ముద్దాయిలు 11 మంది హరిపద భట్టాచారి గారు (అసనుల్లా హత్యకేసు) కలిపద చక్రవర్తి (చాందుపూర్ ఇనస్పెక్టరు హత్య కేసు) కమలకాంత గుప్తగారు (విలియర్సు కేసు) మున్నగు వారలు కలరు.

క్యాలికట్టు న్యాయవాదికి 6 నెలలు కఠినశిక్ష

రాజకీయ సభకు అధ్యక్షత వహించెనను నేరమారోపింపబడెను

గత 31 జూలై తారీఖున నొక రాజకీయ సభాధ్యక్షత వహించెనను నేరముపై క్యాలికట్టు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు న్యాయవాదియగు శ్రీ. సి. రాముని మేనన్ గారికి 148 సి. పి. సి., 17 (1) క్రిమినల్ లా అమెండుమెంటు అక్టు క్రిందను 6 నెలలు కఠిన శిక్ష, 100 రూపాయలు జుర్మానా లేక 3 నెలలు అధికముగా ఖైదు విధించెను ముద్దాయి 'ఏ' తరగతిలో నుంచబడెను.

మదరాసు గవర్నరు రాజకీయ నాయకులతో సంభాషించుట.

ఈ వారమునందు మదరాసు గవర్నరు వేరు వేరు రాజకీయపక్షముల నాయకులతో సంభాషించెను. ఈ నెల 2 వ తేదీ మంగళవారము నాడు సి. రాజగోపాలాచారి గారితో మాటలాడిరి. 3 వ తేదీని రైట్. ఆనరబుల్. వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి గారితో మాట్లాడిరి నేడు ఏ. రామస్వామి మొదలియారు గారితోను రేపు సర్ శంకరునాయరు, సర్. ఏ. పి. పాత్రో సర్ కే. వి. రెడ్డి నాయుడు గార్లతో మాట్లాడెదరనియు, శ్రీమతి రాధాబాయి సుబ్బరాయనుగారితో రేపు మధ్యాహ్నము మాటలాడెదరనియు తెలిసినది.

ఇపుడు బ్రిటిషుదొరతనము వారు సాంఘిక సమస్యను గూర్చి ఆలోచించుచున్నారు. మూడవ రౌండు టేబిలు సభ జరుగునను వార్తలు గూడ వినవచ్చుచున్నవి గాన గవర్నరుగారు రాజకీయములను గూర్చియే సంభాషించుచున్నారని చాల మంది తలచుచున్నారు. ఇందేదో విశేషము కలదని కొందరూహించుచున్నారు.

కన్ననూరు చెఱసాలలో 'సి' తరగతి వారి యిబ్బందులు

13 గురు నిరశన వ్రతము ప్రారంభించుట

స్త్రీలకు వైద్యశాలలు లేకుండుట

కన్ననూరు సెంట్రల్ జెయిలులో 13 గురు 'సి' తరగతి ఖైదీలు నిన్నటినుండి నిరశన వ్రతము చేయుచున్నారు. వీరిలో కేరళీయుడగు సంఘసభ్యుడగు శ్రీ. సి. కృష్ణన్ నంబియారుగారున్నూడ కలరు. 'సి' తరగతి ఖైదీల యిబ్బందులను తొలగించుటకు ఈ నిరశన వ్రతము ప్రారంభింపబడెనని చెర[illegible] నారాయణన్ నంబియారుగారు చెప్పిరి. స్త్రీల జెయిలులో దాదాపు 100 మంది స్త్రీ ఖైదీలున్నను వైద్యశాలలు లేకుండుటచే చాలకష్టములు కలుగుచున్నవని గూడ ఆయన చెప్పెను.

తపాలా పెట్టెలో ద్రావకపు సీసా

కాలికట్టు పోస్టాఫీసు నందలి తపాలాపెట్టెలో ఒక ద్రావకము గల సీసా, మూత లేనిదియుంచబడినట్లును, కొన్ని ఉత్తరములు తగులబడి పోయినట్లును తెలియుచున్నది.

కఠినశిక్ష

శ్రీయుతులు వాసిరెడ్డి వీరభద్రయ్య గారు గొల్లమూడి పిచ్చయ్య గార్లు రెండు వారముల క్రిందట అరెస్టు కాబడి డిస్ట్రిక్టు సబ్ డివిజనల్ మాజిస్ట్రేటుగారిచే విచారింపబడి చెరి 4 నెలలు కఠినశిక్షయు 200 రూపాయల జుర్మానాయు విధింపబడిరి. వీరు బళ్లారి జెయిలునకు గొంపోబడిరి. అ:(ధ)

డాక్టరు మహమదు ఆలంగారి ఆరోగ్యస్థితి

బేగము ఆలంగారి ప్రకటన

„భర్తను వైద్యశాలకు పంపుటకు పూర్వము చెరసాలలో ఇరువారు మూర్ఛవచ్చినది. అప్పుడాయనకు స్మృతి యేమియు నుండదు. జెయిలులో ఒక ఆయనకు ఉష్ణము 100 డిగ్రీలుండెను. ఆయన తూకము 183 నుండి 146 పౌనులకు తగ్గినది. ఆకలిలేకపోవుట అలసట నిరుత్సాహము మలబద్ధము మున్నగునవి కలిగినవి. ఉదయమున చలితోగూడిన చెమట పట్టుచుండెను. మూర్ఛవచ్చినపుడు రొమ్ములో పొడిచినట్లు నొప్పి కలుగును. తలనొప్పి యెక్కువ. వైద్యశాలలో నుండగా రెండు సారులు మూర్ఛవచ్చినది. మొదటిసారి గంటసేపును రెండవసారి అరగంటసేపును నుండెను. సాయంకాలము ఉష్ణము 101 డిగ్రీలకు హెచ్చుచుండెను. గుండెను పరీక్షించుటకు ఒక ఘర్మాంగు నడిపించగా ఉష్ణము 103 డిగ్రీలకు హెచ్చినది. అట్టిచో ఆయన శరీరపరిశ్రమను నెటులచేయగలరు? జ్వరమునకు కారణమును నేను కనిపెట్టజాలకపోయితిని. గాలాడీకూటము పూర్తిగా చెడిపోయినది అని మేయో హాస్పిటలులో కల్నలు రాయిగారు తెలిపిరి అని బేగముగారు ప్రకటించిరి.

వడ్డీవర్తకునిమీద పగసాధించుట

వర్తకుడు యింటలేని సమయమున వాని కుటుంబీకులను హింసించుట

వడ్డీవర్తకుడగు [illegible] అను నొకని మీద పగసాధించుటకై, వర్తకుడు యూరలేని సమయమున రాత్రివేళ అతనియింట [illegible] ప్రవేశించిరి. వర్తకుని తల్లిని [illegible] ప్రవేశముకై [illegible] కత్తులతో [illegible] వర్తకుని భార్య మూర్ఛవచ్చి [illegible] వర్తకుని కుమార్తె [illegible] పోలీసువారికి [illegible] తెలియజేసిరి [illegible] విచారణ జరుగుచున్నది. ఇంకను ఎవరిని అరెస్టుచేయలేదు.

పల్లెటూరి ప్రజల నివేదనము

హుజూరాబాదు

(స్వకీయ విలేఖరి)

శ్రీ విశ్వేశ్వరాంధ్ర గ్రంథాలయము

ఇయ్యది పన్నెండవ సంవత్సరమున క్రింద శ్రీ యుత పోతరాజు వంశమునకు చెందిన విశ్వేశ్వరరావుగారి ప్రోత్సాహముచే స్థాపించబడి శ్రీ కొండపల్లి హనుమంతరావుగారి కృషిచే అభివృద్ధికి వచ్చి యుండెను ప్రస్తుతము ౬౦౦ గ్రంథములున్నవి. కొన్ని నాళ్ళనుండి యీ పత్రికలు వచ్చుట యు చందాలు ఇచ్చుటయు నిలిచిపోయెను.

౧౫-౧౧-౩౫ నాడు సుమారు ౩౦ మంది గ్రంథాలయానుల సభ చేసి నూతన ఎన్నికలు జరిపిరి. ఈక్రిందివారు ఉద్యోగులుగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షుడు శ్రీ యుత సూరెడ్డి జగన్నాథరావుగారు
ఉపాధ్యక్షుడు .. యస్. ఆర్. నరసింహులు నాయుడుగారు
కార్యదర్శి .. బొమ్మెర నరహరిగారు
సహాయకార్యదర్శి .. లింగన్నగారు
కోశాధ్యక్షుడు .. గంటె సాంబయ్యగారు

వీరుగాక ౯ మందిని కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొనిరి. తరువాత ఆంధ్రదిన పత్రికయును గోలకొండ పత్రికయును తెప్పించుటకు తీర్మానింపబడెను.

ఉపాధ్యక్షులగు శ్రీయుత యస్. ఆర్. నరసింహులు నాయుడుగారు గోలకొండ పత్రిక తెప్పించి యిచ్చుటకు వాగ్దానము చేసినారు.

ఆంధ్ర దినపత్రికకు ఈక్రింది చందాలు వేయబడినవి

శ్రీయుత సూరెడ్డి జగన్నాథరావుగారు	౫ ౦ ౦
,, వేంకట రామారావుగారు బోర్నపల్లి	౨-౦-౦
,, రామారావుగారు నగదిక్క్యా	౨-౦-౦
,, శేషభూషణరావుగారు వకీలు	౨-౦-౦
,, రాఘవరెడ్డిగారు	౨-౦-౦
,, కృష్ణయ్యగారు	౧-౦-౦
,, రామచంద్రరావుగారు	౧-౦-౦
,, గోపాలరావుగారు	౧-౦-౦
,, లింగయ్యగారు	౧-౦-౦
,, వెల్లయ్యగారు	౧-౦-౦
,, రాఘవరావుగారు	౧-౦-౦
,, వరహాలరావుగారు	౧-౦-౦
	౨౦-౦-౦

ప్రస్తుత మింతవరకు వాగ్దానములైనవి. తక్కినవి కూడ కాగలవు.

బొల్లేపల్లి

కొండచిలువ

శ్రావణ ౭॥ ౩ శుక్రవారం లంబాడీలు పొలమునకుపోవ ఒకబోడునుండి దిగుచున్న కొండచిలువను చూచి తుపాకితో కాల్చి దానిని మధ్యాహ్నము గ్రామములోనికి ఒకకట్టెకు కట్టి తెచ్చిరి. గ్రామస్థులు తండోపతండములుగా వచ్చి యిట్టి వింత సర్పమును యెన్నడు చూచియుండలేదని ఆశ్చర్యపడిరి. సుమారు పెండుగజముల పొడవుగల్గి జానెడు వెడల్పుగలిగి చూచువారికి భయంకరముగా నుండెను.

భయంకరపెశాచము

భువనగిరితాలూకాలోని వావిళ్లపల్లి అనాజీపురం అను గ్రామములలో పశువులకు గాలికుంటు అను భయంకరపిశాచము ప్రవేశించి పశువులు మరణించుచున్నవి. మాధవరెడ్డి పశువైద్య వ్యాధి సంభవించినది.

లచుమాపురము

వర్షము లేదు ఒకవిధమగు కోతుకరాయి రోగము

ఈ గ్రామమునందు కొంతకాలముగా వర్షము లేనందున శ్రావణ ౫॥ ౩ శుక్రవారమున పశువులు యెక్కువ చనిపోయినవి. వ్యవసాయదారులు కరవుకు గురియైపోయినవి.

కానిస్టేబిలుకు చెంపదెబ్బ

కొట్టిన హిందువుని బహుప్రయాసమీద అరెస్టుచేయుట

అదివారము రాత్రి నొక హిందూ కోమటిపురములో కొంత అల్లరిచేసెను. చేత కర్ర పట్టుకొని వచ్చినవారినెల్ల బాదిబెదరించి భయపెట్టెను. కానిస్టేబు లాతని అరెస్టుచేయ ప్రయత్నింపగా, హిందూ ఆతని చెంపదెబ్బకొట్టెను. కానిస్టేబిలు పన్నెండు క్రిందపడెను సార్జంటు వచ్చి తరువాత బహు ప్రయాసమీద అరెస్టుచేసెను.

హిందూయువతిని చెరచిన నేరము

జానకీనాథ చౌధురి మరి ౭ గురి అరెస్టు

క్రిందటి శనివారము జూలంపండుగ సందర్భమున వినోదము చూచుటకై వచ్చిన హిందూ యువతి నొకతెను చెరచిరి. అందుకై హిందూ యువకులు యిద్దరు మహమ్మదీయ యువకులను కొట్టిరి. సంబంధించిన పోలీసువారు జానకీనాథచౌదరి మరి ౭ గురిని అరెస్టు చేసిరి. యిరు మతములవారికి ఘర్షణ కలిగినను మహమ్మదీయులు హర్తాళు చేసిరి. హిందూయువతి పోలీసు స్టేషనులో తనకు జరిగిన అవమానమును తెలిపెను.

నరసింహరాము రెడ్డిగారి పకునకల

వాలంటీరు దోషిగాడు

నెల్లూరు నరసింహరామరెడ్డిగారు డిప్యూటి మేజిస్ట్రేటు గారిచే ఏడాది శిక్ష, ౧౦౦౦ జరిమానా విధింపబడినవారు (౧౫ క్రిమినలు చట్టము, ౧౧౭ సెక్షను) అపీలుచేయగ సెషన్సు జడ్జిగారు విచారణచేసిరి. కాంగ్రెసు అక్రమసంఘముగా ప్రకటింపబడినందున కాంగ్రెసు వాలంటీరుగ నుండుట నేరముకాదనియు కరపత్రములు పంచుట ఆర్డినెన్సు ప్రకారము నేరముకాదనియు తీర్పుచెప్పి ముద్దాయిని విడుదల చేయవలెననియు జరిమానా వసూలయినచో వాపసు చేయవలెననియు చెప్పిరి.

శ్రీశివప్రసాదగుప్తాగారి అరెస్టు

౨౪ గంటలలో కాశీ విడిచి వెళ్లవలెనను ఉత్తరువు

౨౪ గంటలలో కాశీ పట్టణమును విడిచి వెళ్లవలెననియు, తిరిగి వారము వరకు రాగూడదనియు శ్రీయుత శివప్రసాద గుప్తాగారిపై ఉదయము ఉత్తరువులు జారీ చేయబడి యుండెను. వీరును ఇట్టి ఉత్తరువు పొందియుండిన శ్రీయుత మారీలక్ష్మీనారాయణ పెద్ద బజారులో ఊరేగింపు చేయుచు వెళ్లుచుండగా అరెస్టుచేయబడిరి.

హిందూ మహాసభ

ఢిల్లీలో ఆగస్టు ౨౪, ౨౫, ౨౬, తేదులందు జరుగును

హిందూ మహాసభ కార్యదర్శి యిది వరలో నొక ప్రకటన చేసిరి. ఈ సారిక ఆహ్వానసంఘమువారు తెలియజేసిన ప్రకారము ఢిల్లీలో మహాసభ జరుగదని యుండెను. కార్యదర్శిగారి ప్రకటన ఆహ్వానసంఘము సభ జరుగునని తెలిపెను. ఆగస్టు ౨౪ ౨౫ ౨౬ తేదులందే హిందూమహాసభ జరుగునని తీర్మానమైనది.

5000 రు॥ బహుమతి

ఎల్లిసనుగారి హంతకుని సమాచారమును తెలిపినవారికి

ఇది వరకు ఎల్లిసనుగారిని హత్యగావించిన వారిజాడలను తెలిపినవారికి ౫౦౦౦ రు బహుమానమిచ్చెదమని ప్రభుత్వమువారు ప్రకటించిరి

డక్కారైలుదోపిడి

ఉదయము డక్కా రైలుబండి ఎనిమిది మంది యువకులు తోడిప్రయాణీకులనుండి ౫౦౦౦ రు దోచుకొని పారిపోయిరి డక్కానుండి బయలుదేరిన రైలుబండి తెకగావ్ వెళ్లుచుండెను. ౫ గురు యువకులు తోటి ప్రయాణీకులకు రివాల్వరును చూపి భయపెట్టి ౫౦౦౦ రు తీసుకొని, అలారం గొలుసు లాగిరి. బండి ఆగగానే యువకులు బండినుండి దుమికి పారిపోయిరి. ఈదోపిడి చేసిన యువకులను యింకను పట్టుకొనలేదు. ఈసొమ్ము ప్రయాణీకులకు చెందినది డక్కానుండి వచ్చుచుండెను ఇటీవలలో యీప్రదేశమునందు నొక దోపిడి జరిగినది.

వైట్ పేపరు రగడా

ఆంగ్లో ఇండియను రగడాను గూర్చి మాంచెస్టర్ గార్డియన్ ప్రతినిధి పెనార్తుషా గారిని ప్రశ్నింపగా ఆతడిట్లు జెలిపెను. ఇంగ్లండుకు సంబంధించిన విషయమును తానే స్వయముగ పరిష్కరించుకొనుటకు ప్రయత్నించెను. ఇంగ్లండు తనకు హాని కలదని తెలుపుచున్నది. ఇదివరకు దీనిని ఆక్షేపించినవారు ఒప్పుకొనరు. అసహాయులు యీ భావనతో డివెలరా గారు భూమి యిచ్చుటను గూర్చి ప్రశ్నించినప్పుడు ఇంగ్లండు అవివేకముగా ప్రవర్తించెను.

ఆంగ్లో ఇండియను ఒప్పందమును రద్దుచేయుటవలన గవర్నరు జనరలు కౌన్సిలుకు నష్టమేమియు లేదు. వైట్ పేపరు ఆధారముగ నిర్ణయము జరుగునని అనుకొనుచున్నారు. బ్రిటిషు ప్రభుత్వమువారికి యీ మాత్రము జ్ఞానమున్నను దానిని అంగీకరించి యుండెడిది. యీ న్యాయమును గుర్తించి పరిష్కరించవలెను. విదేశీయులకు బ్రిటిష్ సామ్రాజ్యముతో సంబంధము లేదు. ఆ నియమము పరిష్కారము స్వతంత్రముగా చేయవలెను. డివెలరా గారు స్వాతంత్ర్యము కోరుచున్నారు. సరోజనీ మహాత్మా గాంధిగారు స్పష్టముగ చెప్పినను బ్రిటిషు సామ్రాజ్యమును ప్రతిఘటించుటకు తీవ్రముగు ప్రయత్నములు చేయుచున్నారు.

కలకత్తా స్వదేశి ప్రదర్శనము

మాలవ్యాగారు ప్రారంభోత్సవము జరిపెదరు

పండిత మదనమోహన మాలవ్యాగారు భారత స్వదేశీ సంఘాధ్యక్షులు కలకత్తాలో వచ్చు నెల ౫వ తేదీన బంగారు భవనములందు ఏర్పాటు చేయబడిన స్వదేశీ వస్తుప్రదర్శన ప్రారంభోత్సవము జరిపెదరు. ఇందు ముఖ్యముగ వంగదేశమునందు తయారైన అన్ని వస్తువులు ప్రదర్శింపబడును. వాటిని గూర్చి సమాచారము తెలుపు ప్రదర్శనశాఖ కూడా యుండును.

లయల్పూరు అరెస్టులు

డా॥ కిచ్లూగారు పట్టాభిషేకోత్సవము జరిపిరి

డా॥ కిచ్లూగారు, కాంగ్రెసు అధ్యక్షులు పంజాబు రాష్ట్రీయ సభాధ్యక్షుని సహాయముతో వచ్చిరి. వారికి గొప్ప సన్మానము జరిగెను.

ఉదయం ౭ కు ౧౦ గం. లకు కాంగ్రెసు మార్కెటులో డా॥ కిచ్లూగారు పతాకోత్సవము జరిపిరి. మహాసభ రాత్రి ౫ గం టలకు జరుగును.

సభా విషయమున శ్రద్ధగల హిందువులు కాంగ్రెసు ప్రచారకులు మొదలగు వారు సభలో పాల్గొనుట నిషేధించిరి. ఇంకను ఈ విషయము తెలుపగా పోలీసువారు సభా కార్యక్రమము ప్రకారము జరుపుటకు అరెస్టు చేయబడి ౧౦ మంది వాలంటీరులు బయలుదేరి వెళ్ళినారు.

బిహారు వకీళ్లపై చర్య

పాట్నాలో న్యాయవాదుల బాబు గోపాలకృష్ణ వకీళ్ల ప్రవర్తనను గూర్చి బాబు రామనారాయణ వకీలు చేయుచున్న విచారణ ముగిసెను. మొదటివాని యొక్కటి ౯ నెలలు సస్పెండు చేయబడెను.

డా॥ కిచ్లూ గారు

డా॥ కిచ్లూగారు కాంగ్రెసు, తాత్కాలికాధ్యక్షులు, లయల్పూరు జరుగనున్న పాంజాబు రాజకీయ సభాధ్యక్షతను వహించుటకు వెడలిరి. కిచ్లూగారిని లాహోరునకు అంబాలా డివిజనులోనికి రాగూడదని యుత్తరువుతో నోటీసు ఒసంగబడెను. అందుచే వారు ఖాతరుచేయక, మూసా మలమీదుగ వెడలిరి. పోలీసువారు కొందరు వారితో రైలులో నెక్కిరి. అరెస్టువార్త త్వరలో రానున్నది.

అభయంకర్ గారి స్థితి

శ్రీయుత అభయంకర్‌గారు వ్యాధిగ్రస్తులుగ నున్నారు. 17 పౌనులు బరువు తగ్గిరి. నాడి నలువది చొప్పున కొట్టుకొనుచున్నది. వమనములు కష్టము కలిగించు చేతులు కాళ్లు వణకుచుండును. అతిమాత్ర వ్యాధిని అనుభవించుచున్నారు. కాలిలో చిన్న కురుపుగూడ్చి భయముగనున్నది.

ప్రభుత్వ కార్యాలయముపై కాంగ్రెసు దాడి

ప్రభుత్వ కార్యాలయముపై (సెక్రటేరియటు) కాంగ్రెసు వలంటీర్లు దాడివెడలిరి. కొంత దళములుగా వచ్చినవారిని 31 మందిని పోలీసులు అరెస్టు చేసిరి.

శాసనోల్లంఘనమునకు సంబంధించిన నేరములకు 6 గురు కాంగ్రెసు వలంటీర్లకు ఆరేసినెలలు కఠినశిక్ష విధింపబడెను.

బెంగాలు అరెస్టులు

బేలూరు స్టేషనువద్ద ఢిల్లీ ఎక్స్‌ప్రెసు గొలుసు లాగి నిలిపినందుకు 8 గురు వలంటీర్లు అరెస్టయిరి. చాలమంది నాటి ఆక్రమమును తిరిగి స్వాధీనము చేసికొనుటకు దాడివెడలి అర్గురు స్త్రీలు అరెస్టయిరి.

అండమానులకు రాజకీయ ఖైదీలను పంపుటను నిరసించుటకై కాలేజ్ స్క్వేరులో సభచేయుచుండగా 9 మంది విద్యార్థులు అరెస్టయిరి.

గంగానదిలో నీరు హెచ్చుట

అగష్టు 20 తేదికి విపరీత వరదలు వచ్చునను భయము.

గంగానదిలోని నీరు హెచ్చుచున్నది. అగష్టు 20 వ తేదికి విపరీతమైన వరద ప్రాప్తమగునేమో యని భయము కలుగుచున్నది. ప్రభుత్వమువారు తగు కట్టుదిట్టములు చేయుచున్నారు.

శ్రీయుత సత్యమూర్తిగారికి గాంధిమహాత్ముని లేఖ వ్రాయుట

ఆరోగ్యస్థితి తెలిసికొనగోరుట

యరవాడ సెంట్రలు జయిలునుండి 15.4.32 తేదిని గాంధిమహాత్మునిచే వ్రాయబడిన యీ క్రిందిలేఖ శ్రీయుత సత్యమూర్తిగారికి చేరినది:—

"నా ప్రియమైన సత్యమూర్తిగారు

మీయొక్క సమాచార మేమి?

వార్తాపత్రికల రిపోర్టులను నేను నమ్మను. నీ మానసికస్థితి యేమియు లేదని నేను తలచెదను. నేను ముగ్గురము ప్రశాంతముగానే యున్నాము.

విషాదకరమగు మరణము

మిడిలసెక్స్‌లో నొక మందిరమున నిర్మించిన త్రాడుమీద నడచుచుండి ఒక బాలుడును బాలికయు క్రిందపడి చనిపోయిరి. వీరిరువురును తండ్రి పర్యవేక్షణమున ప్రదర్శనమును గావించుచుండిరి. వీరిరువురు ఇంకొక ఇద్దరును త్రాడుమీద నడచుచుండ త్రాడుతెగి 40 అడుగుల క్రిందకు కూలిరట. ఈ ఘోరమును అచటకు వచ్చిన ప్రజలు వ్యథలతో చూచి మూర్ఛిల్లిరి. బాలుడు బాలికయు ఆస్పత్రిలో చనిపోయిరి. తండ్రికి స్వల్పముగ గాయములు తగిలెను. నాల్గవవాడు కూడ చనిపోవు నటుల నున్నాడు.

పట్టభద్రుల నిరుద్యోగ సమస్య

సెనేటు ఒక సంఘము నేర్పాటుచేయుట

పట్టభద్రుల (బి. ఎ.) నిరుద్యోగ సమస్య ఆనాటి కానాటికి వృద్ధిపొందుచున్నది కావున దీనినాపుట కేదైన ఉపాయము కనుగొనుటకు ఒక సంఘము నేర్పాటు చేయవలసినదని కే. బి. షాగారు బొంబాయి సెనేటు సభయందు తీర్మానము ప్రతిపాదింపగా, అది ఆమోదింపబడెను.

ప్రభుత్వ కార్యాలయముపై రెండవ దాడి

౫౮ అరెస్టులు మొదటి దాడివారికి శిక్షలు

బొంబాయిలో కాంగ్రెసు వలంటీర్లు తిరిగి ప్రభుత్వ కార్యాలయములపై దాడి వెడలిరి. ఉదయము ౨౧ మంది అరెస్టు చేయబడిరి. మధ్యాహ్నము ౨ గంటల లోపుగా ౫౮ మంది అరెస్టుచేయబడిరి.

నిన్న దాడిలో అరెస్టుచేయబడిన ౯౧ మందికి అక్రమ సమావేశ సభ్యులని నేరముపై ఐ. పి. కో. ౧౪౩ సెక్షను క్రింద ౬ నెలలు కఠినశిక్షయు రు ౫౦ జుల్మానా విధింపబడెను.

ఢిల్లీ జైలులో అలజడి

ఖైదీ సత్యాగ్రహము

ఢిల్లీ క్యాంపు జైలులో ఒక అల్లరి జరిగినది. ... భూషన్ అను కాంగ్రెసు ఖైదీ కర్మాగారమునకు రాకుండుట వార్డరు అతని పట్టిలాగెను. ఇతరులను ఇతర ఖైదీలు రక్షించిరి. వెంటనే సూపర్నెంటు ఇతరులను వెంటనే అక్కడికి వచ్చి ఆరుగురు ఖైదీలను గొలుసులకై పోమ్మనెను. వారు నిరాకరించిరి. ౧౫ దినములు ఇచ్చి వార్డరులచే వారిని పట్టి కొట్టలో త్రోయుంచెను. ఇప్పుడంతయు శాంతముగా నున్నది. ౫ మందిని శిక్షవిధముగా పెద్దజైలుకు మార్చినారు. ఖైదీలకు వార్డరులు సంఘర్షణ గల్గినపుడు పోలీసులు రప్పింపబడిరి. వారు లాఠీ లుపయోగించి ౧౫ మందికి పైగా గాయపరచిరి. వారియందు నిజముగా నని అధికారులను విచారింపగా తెలియుచున్నది.

ఒంగోలు తాలూకా సభ

౮ అరెస్టులు

ఇచట కాంగ్రెసు వారలు తాలూకా సమావేశము నేర్పాటుచేసిరి. ఉదయం అయిన్నర గంటలకు మున్సిపలు ఆఫీసు కూడలి స్థలములో సభ చేసెను. అధ్యక్ష సంఘాధ్యక్షుడు అన్నమనేని చిన్న బ్రాయిగారు ప్రతినిధులు సభ నలంకరించిరి. బత్తిని వెంకట నరసింగరావు సభ కధ్యక్షత వహించి సభ్యోపన్యాసముతో ప్రసంగించిరి. ఢిల్లీ కాంగ్రెసు తీర్మానములు చదువబడెను వాటిని సభ్యులు స్పష్టపరచిరి. తరువాత జాతీయపతాకతో ఊరేగింపులు సాగిరి.

౨.౩౦ కొండమీద చెట్టుపై పతాకనారోహించు మునుపే గా పోలీసులు వచ్చి ఈ క్రిందివారిని అరెస్టు చేసిరి

సుబ్బాచారి అడపా రాయుడు, కొత్తరాజు రాజేశ్వరరావు, బత్తిని వెంకటరంగయ్య, సూరపరాజు అన్నమనేని చిన్నబ్రాయి, షేక్ నాబీసాహెబు (భాసట్ల), సుద్దపల్లి కేశవయ్య, దండికొండ నరసింహారావు గారు ఆ సమయమున చెట్టు నెక్కి పతాకను ఎగురవేసిరి. వారినిరాజు సుబ్బయ్యగారిని గూడ అరెస్టుచేయ అతడు క్షమాపణ చెప్పుకొన్న తర్వాత వదలివేసిరి. పైన ౮ మందిని సబ్ జైలులో నుంచినారు. చెట్టునుండి జాతీయ పతాకను లాగివేసినారు.

దిక్కులేని హిందూ స్త్రీలు

సోదరి హిందువుల బహిష్కరింపబడి నిరాశ్రయులై యుండుచున్న స్త్రీల నుద్ధరించుటకొరకు శరణాలయము బొంబాయిలో స్వామి శ్రద్ధానందుల వారి పేర కట్టబడినది. అందు వివిధ ప్రాంతములనుండి స్వసంఘములో తలదాచుకొనుటకు గాను కొరకు సోదరీమణుల కౌశల్యమిచ్చి వారి జీవితము సౌఖ్యవంతముగ జేయుటకై శరణాలయాధికారులు కృషి సల్పుచున్నారు. ఈ శరణాలయము నాశ్రయించిన స్త్రీల చరిత్ర క్రింద చేర్కొనబడినది. వానిని బట్టి యీ సంఘసేవకులు జేయుచున్న మహోపకారము పాఠకులకు విశదమగును.

(౧) ఒక ఫార్సీ పెద్దమనిషి సేటు జె. లక్ష్మణ్ జీ గారు కొకనాటి ప్రాతఃకాలమున టెలిఫోనులో నిట్లు చెప్పిరి "వార్లీలో నొక గృహమున ఆరేండ్ల బాలికయు పదినెలల బాలికయు మూడేండ్ల బాలుడును విడిచిపెట్టబడిరి. వీరు ముగ్గురును హిందువుల పిల్లలు. ఎవరో హైందవేతరుడు వీరిని తీసుకొనిపోయి పోషించుచున్నాడు. దయయుంచి వారిని కాపాడకోరుచున్నాను." ఈ సమాచారము శరణాలయ కార్యదర్శికి వెంటనే తెలుపబడెను. ఇద్దరు వాలంటీర్లను పంపి ఆపిల్లలను శరణాలయమునకు రక్షించిరి. పదినెలల పసిపిల్ల చాల బలహీనముగ నుండుట వలన దారిలో బండిలోనే చనిపోయెను. తక్కిన పల్లలిద్దరును సరియైన ఆహారము లేకపోవుట [illegible] యున్నారు. వీరి తండ్రి గతించినాడు. తల్లి కొన్నిదినములు పిల్లలను పోషించుచుండెడిది. కాని హఠాత్తుగా నొక్కచేసి ఆమెయు గతించినది. పిల్లలు దిక్కులేకపోయిరి. ఇప్పుడు ఆయిద్దరు పిల్లలు ఆశ్రమములో క్షేమముగా నున్నారు.

(౨) ఈమె [illegible] ఏండ్లు ఆయి [illegible] బిడ్డలు చాల శుష్కించి యున్నది. ఒకనాడు పోలీసు వారామెను పిల్లలతో సహా శరణాలయమునకు తీసుకొని వచ్చి దిగవిడిచిరి. ఆమె తండ్రి ప్రభుత్వోద్యోగములో గొప్ప పదవిలో నుండెను. గౌరవముగల కుటుంబము. ఆమెను సమాన గౌరవము గల్గిన వంశములో పుట్టిన యొక యువకునికిచ్చి వివాహము చేసిరి. కాని యామెను అత్తగారును భర్తయును సరిగా చూడక పలుకష్టములు పెట్టిరి. ఆ స్థితి ఆమెను పిల్లలను పోషించక పోవుటయే గాక ఆమెను పుట్టింటిగాని మరచ్చటగాని నిలుకడగా నుంచకుండెను. ఈ సంసారమంతయు బొంబాయికి చేరి అచ్చట నొక హోటలులో బసచేసిరి. కాని ధనము లేకపోవుట వలన అచ్చటనుండి వెడలగొట్టబడిరి. ఇంతలో నామె పెనిమిటి యామె నెక్కడికో తీసికొనిపోయెను. ఇక వీరిక దిక్కెవరు? బొంబాయిలో వీరికి బంధువులుండిరి. కాని వారామెను నిర్లక్ష్యముగ జూచి ఆమెను పిల్లలను దరిజేర నివ్వలేదు. ఇట్టి స్థితియందు పోలీసువారొకనాటి నడిరేయి వీరిని పై ఆశ్రమమునకు జేర్చిరి. అక్కడనుండి దగ్గర బంధువులతో నుత్తర ప్రత్యుత్తరములు జరిపి, చివరకు వారి వద్దకు పంపిరి. ఈమూడు నెలలును పై శరణాలయము వారు వారికి ఆశ్రయమిచ్చియుండినచో వారిగతి యేమైయుండెడివో యేమో!

(౩) వార్ధా జిల్లాలో నొక మహారాష్ట్ర స్త్రీ [illegible] ఏండ్లది కలదు. ఆమె ఆశ్రమమునకు వచ్చినంతట తానే చెప్పెను. ఈమెతండ్రి యీమెకు కొంతవరకు చదువు చెప్పించెను. ఇంటిలో నామెకు స్వతంత్రము మెండు. ఈమె సోదరుడు కాలేజిలో చదువుచుండెను. అతని మిత్రుడొకడు తరచు వీరియింటికి వచ్చుచుండెను. ఈమె వానిని ప్రేమించినది. ఇది తండ్రికి తెలిసినది. వెంటనే వేరొకనికిచ్చి వివాహము చేసినాడు. ఆమె మూడు ఏండ్లదాక భర్త సంపర్కమునుండి యెట్లో తప్పించుకొన్నది. ఒకనాడామె తలంచినది ఆత్మహత్య చేసికొనుటకు నూతిలో దూకినది. కాని ఆమెను వెలుపటికీసి ఆసుపత్రిలో నాలుగు నెలలవరకు గాయములు నయమైనవి. స్నేహితుల ప్రోత్సాహమున భర్త యీమెవద్దనుంచి కొంతసొమ్మును తీసుకొని యీమెమీద తన సర్వహక్కులు వదులుకొనినాడు. ఈమె తన ప్రియుని వివాహమాడ నెంచెను. కాని యాతని ఉద్యోగము క్రొత్తగా నూడిపోయెను. చేయునదిలేక యీమె శరణాలయమునకు చేరెను. కొన్ని వారముల ప్రియునికి నౌకరీ కుదిరెను. ఈ వనిత తాను కోరినవానిని వివాహమాడి సుఖముగ నున్నది.

(౪) పన్నెండేండ్ల కోమటి యువతి యొకతె బొంబాయి నగరమున గొప్పవాడొకని మార్వాడీ [illegible] ఈమెకు సవతితల్లి గలదు. వీరున్న యింటి పైభాగమున నాటక సమాజము వారొద్దకు తీసికొనిరి. అందులో నొకడు ఈ పిల్లను ఆసికొని కేళెను. ఇద్దరు కలసి నిజాం రాష్ట్రమునకు పోయిరి. ఆమె తన మనస్సు నిట్లు తెలిపినది. "నేను ఎప్పుడును ఇంటనే కనిపెట్టుకొని యుండవలెనా? నాకు చేయుటకు ఏమియు పనిలేదు. నేను ఎక్కడికి పోవలెనన్నను స్నేహితులను గూడ చూచుటకు వీలులేకపోయెను. నేను యింటనుండుటకు కారాగారములో నున్నట్లున్నది. అందుచేత నేను తెగించితిని."

కుటుంబ వీరిద్దరిని నిజాం రాష్ట్రములో నరెస్టుచేసిరి. కాని యీమె తండ్రివద్దకు పోవ నిరాకరించుటచే నీ యాశ్రమమునకు బంపబడెను.

(౫) పదునెనిమిదేండ్ల బాలిక ఆదిహిందూ. పూనాయందుండెడిది. తండ్రి పోయినాడు. తల్లి మగల వివాహమాడి వల్లురు బిడ్డల గనెను. మారుతండ్రి యీమెను నష్టకష్టములు పెట్టుచుండెడివాడు. ఈమెను అక్కడ బ్రతుకుట దుర్భర మనిపించినది. ఇంతలో మారుతండ్రి చుట్టమొకడు వచ్చి యీమెను బొంబాయి తీసుకు వెళ్లెను. కాని ఆమెను పోషించుటకు ఆతనికి శక్తిలేక కొద్దిరోజులకే మాధుంగ రయిలు స్టేషనుకు తీసుకుపోయి ప్లాటుఫారంమీద విడిచిపెట్టి పోయెను. దిక్కుమాలిన యీమెను అదృష్టవశాత్తు మాహిం హిందూసభ కార్యదర్శి ఆ ప్లాటుఫారముమీద చూచి [illegible] అంతయు విని ఆశ్రమమునకు [illegible] పదినెలల నుంచి ఆశ్రమములోనే యున్నది. తలితండ్రులు [illegible] యోగక్షేమము లేదన్నారు. ఇప్పుడామె నొక యున్నతోద్యోగి వివాహమాడినాడు. సౌఖ్యముగా నున్నది.

(౬) ఒక స్త్రీ [illegible] ఏండ్లది రత్నగిరి జిల్లా [illegible] కాపురము. కన్నతండ్రి సవతితల్లి గలరు. పదునాల్గవయేట వివాహము చేసినారు. భర్తతో సౌఖ్యము [illegible] కాపురము చేయుచున్నది. చూచి పోవుదమని పుట్టింటికి వచ్చినది. ఆమె యీవారము [illegible] బజారునకు కూరలకొరకు వెళ్ళినది. బాల్య స్నేహితురాలగపడి బలవంతమువిూద తన యింటికి తీసుకపోయినది. ఈ బాల్యస్నేహితురాలొక విజాతీయుని పెండ్లాడి అతనితోని సంసారము జేయుచున్నది. పిరియింటికి వెళ్లిన కొంచెము సేపటికొక విజాతీయుడు వచ్చి యీ యాతన స్త్రీని గదిలో పెట్టి తాళము వైచెను. [illegible] ఎట్లో బయల్పడి యీమెను ఎవరికి తీసుకవచ్చిరి. కాని పెనిమిటి అనుమానపడి యీమెను [illegible] తీయుటకు విడాకులు కదుగడి మాత్రము [illegible] ఆమె మేనమామ యీమెను కొన్నాళ్లు కడుపులో పెట్టుకొనెను. కాని భరించలేకపోయెను. అప్పుడామెను ఆశ్రమమున కిచ్చిరి. అక్కడనామె [illegible] నెలలుండెను. [illegible] నామె యిట్లన్నది. "నేను నిర్దోషురాలను. [illegible] నా ఆయన నన్ను [illegible] ఎట్లు ధ్వంసమైనదో చూచితిరి. ఇప్పుడామె స్వతంత్ర వ్యాపారము చేయుచున్న యొక యువకుని పెండ్లాడి సుఖముగ నున్నది.

(౭) ఏకవలమునాయమ్మ యొక బాలిక కడుప్రసూతి [illegible] నాలుగేండ్ల ప్రాయమున కొనబడెను. వయస్సు వచ్చినతరువాత ఆ స్త్రీ [illegible] అది నీచకరమగు పనులు తాను చేయజాలననెను. అందుకు ఆమెను చాల హింసించిరి. అప్పుడప్పుడు బలవంతముమీద ఆ పిల్ల తన యిష్టములకు కొంత సహించవలసి వచ్చెడిది. ఒకనాడింటిలో నుండి పారిపోయిన పోషకురాలి బంధువుడొక్కని గృహమునకు బోయెను. అతడొక మ్యునిసిపల్ స్కూలు మాస్టరు. ఆమె కొన్ని నెలలా యింటిలో నుండెను. కాని తాను విడిచివచ్చిన యింటికిని యీ మాస్టరు యింటికిని వంతతేడా గుప్పటలేక యక్కడనుండి వచ్చిక [illegible] యెక్కడికో [illegible] అంతే యాటీవని ఆమెను మా ఆశ్రమమునకు పంపినాడు. అక్కడామె నగారు పుచ్చుకొని ఆరోగ్యము బడయుచున్నది. ఆపదనుంపు స్మృతినుండి ఆమె బయల్పడినది. వివాహము జేసుకొని సౌఖ్యముగా నుండగోరుచున్నది.

దక్కన్ ఆయుర్వేద విద్యాలయ స్థాపన

ఆంధ్రజన కేంద్రసంఘమునందు [illegible] మాఘమాసమున తొలుదొల్త "దక్కన్ ఆయుర్వేద వైద్య మండలి" స్థాపింపబడుటయు [illegible] "విద్యాపీఠము" నెలకొల్పబడుటయు ప్రకాశము [illegible] ప్రకటితం బగుటచేత ఆయుర్వేద వైద్యాభిమానులకెల్లరకు విదితమే.

మండలి విద్యాపీఠము ఆయుర్వేద విద్యాపరీక్షల విధానము, పాఠ్యక్రమము [illegible] నిశ్చయించి ఆయుర్వేద విద్యాలయములు నెలకొల్పవలెనని తీర్మానించుటచేత శ్రీ అంగీరస నామ సం॥ (శ్రావణ శు॥ ౨ ఆదివారము [illegible] ఆగష్టు [illegible]) [illegible] మోహన [illegible] నాడు అఫ్జల్‌గంజ్ చమన్ సమీపముననున్న ధర్మబోధక సమాజము [illegible] "దక్కన్ ఆయుర్వేద విద్యాలయము" స్థాపింపబడినది. ఇందు ఆంధ్రము, హిందీ ద్వారా విద్యార్థులకు ఆయుర్వేద వైద్యము ఉచితముగా గరపుటకు ఏర్పాటు చేయబడినది.

సంస్కృత ఆంధ్ర భాషలయందు [illegible] పార వైద్యమునను, ఆయుర్వేదము [illegible] ను సంపాదించి ప్రఖ్యాతి గాంచిన [illegible] లింగశాస్త్రి గారు అధ్యాపకులుగా పనిచేయుటకు అంగీకరించి మండలి కృతజ్ఞతా బద్ధులగా నొనర్చుచున్నారు.

మండలి సభ్యులు, "వైద్యభూషణ," "వైద్యరత్న" బిరుదాంకితులగు శ్రీమాన్ పండిత బాలగోవిందు గారు "ధన్వంతరి ఆయుర్వేద విద్యాలయము" అను పేరనొక పాఠశాలను కాసారిపేట [illegible] స్థాపించి [illegible] నడుపుచున్నారు.

పాఠశాలయందు చేరగోరువారు విద్యార్థులు ప్రవేశ వివరములను కార్యదర్శి వద్ద తెలిసికొనవచ్చును.

శాలిబండ	వైద్యభూషణ డా॥ డి. జనార్దన
హైదరాబాదు	గౌరవ కార్యదర్శి
౧౯-౧౧-౮౨	దక్కన్ ఆయుర్వేద వైద్యమండలి
	హైదరాబాదు

గోలకొండ పత్రిక

— శ్రీ. [illegible] శ్రావణ [illegible]

బుధవారము

హిందూ ముసల్మానులు

పూజ్యులై కీర్తిశేషులైన నవాబు మీరు మహబూబలీ పాదుషాగారు సుమారు ౩౦ సంవత్సరముల క్రిందట బ్రిటిషు ఇండియాలోని పరిస్థితులను గమనించుచు మన రాష్ట్రములో హిందూ ముసల్మానుల వైషమ్యము లావంతయు లేనందులకు కారణము శ్రీవారుభయ సంఘములను సమానముగా చూచుచుండి నందున నీ యుభయ మతములవారు పరస్పర ప్రేమతో మెలగుచుండిరని సెలవిచ్చిరి. మన రాష్ట్రములో తానీషా కాలము నుండియు హిందూ ముసల్మానులు ఇతర ప్రాంతముల వారికన్న యెక్కువ ఐకమత్య భావముతో మెలగుచు వచ్చినారని చెప్పిన నతిశయోక్తి కానేరదు. సుమారు ౧౫ సంవత్సరములనుండి బ్రిటిషు ఇండియాలో నుభయ మతములలో ద్వేషములు ప్రబలుచు వచ్చెను. దీనికి కారణము అనేకు లనేక విధములుగా చెప్పుదురు. కాని ముఖ్యకారణము ప్రజలలోననే కలదు. వారిలో బుద్ధితక్కువ యగుటయు, వారికి దొంగ నాయకులు దొరకుట, తప్పుడు బోధలు చేయుటయు దీనికి ముఖ్యకారణము. అట్టి నాయకులు మతమునుపేర ప్రజలను ప్రేరేపించుటచే ప్రజలలో అమాయకు లెందరో ప్రాణ మాన ధనములను కోలుపోవలసి వచ్చెను. కాని బోధకులు మాత్రము సుఖముగానున్నారు.

బ్రిటిషు ఇండియాలో గాలి యిటీవల మన రాష్ట్రములో వీచెను. ఈ నాలుగైదు సంవత్సరములలో గుల్బర్గా, నాందేడ్, సూర్యాపేట వంటి స్థలములలో హిందూ ముసల్మానులు జగడములాడిరి. ఇప్పుడు పర్భనీ జిల్లాలోని పూర్ణాలో నుభయసంఘముల వారికిని రాత్రి యుద్ధము జరిగినదని వినుట చాల విషాదకరముగు నున్నది. ఇట్టి సందర్భములలో ముసల్మానులెక్కువ దెబ్బలు తినిరా హిందువు లెక్కువ దెబ్బలు తినిరా యని విచారించుట అప్రస్తుతము. దీనికి కారణమేమో మొదలు విచారించవలెను. అట్లు విచారించిన తర్వాత ఆకారణములను తొలగించి యుభయులు పూర్వమువలెనే సోదర భావముతో వర్తించు ప్రయత్నము లన్నియు చేయవలయును. అంతవరకు మతస్థవర్తులు దీనిలో జోక్యము కలిగించుకొనుట తప్పు. పత్రికాధిపతులు కాని, విలేఖకులు కాని, సంఘముల పక్షమున పనిచేయువారు గాని దీనిలో జోక్యము కల్పించుకొని అనవసర విషయములను పెంచి పెద్దవిగ చేసి వైషమ్యములను పెంచుటవలన వారు ఉపకారమునకు బదులుగా నపకారము చేసిన వారగుదురు.

మన రాష్ట్రములో నీ యుభయ సంఘములవారు చాల ముఖ్యమైన వారు. ఈ యుభయుల యైకమత్యమే రాష్ట్రముయొక్క శ్రేయస్సునకు తోడ్పడును. ఈ యుభయులు ఇట్లు జగడములాడుచుండిన దేశ మభివృద్ధికిరాదు. జనుల ప్రాణ మాన ధనములు నాశనమగును. దేశమునకును ఏలికకును అపకీర్తి తప్పదు. కావున ప్రతి రాష్ట్రీయుడును, ప్రతి యుద్యోగియు, అనుద్యోగియు, పెద్ద అధికారులు మొదలు చిన్నవారివరకును నీ యుభయ మతస్థులు సోదరభావముతో మెలగ వలయునని నానా విధముల బోధించి యాచరింప కొనవలెను. మనస్సులో దుర్బుద్ధి, ద్రోహము, ద్వేషము నాటుకొని పెదవులతో మాత్రము భాయీ, సోదరా అనినంతనే లాభములేదు. అట్టివారు దేశమునకు హెచ్చుగా నపకారము చేయువారు. వారి భావముల దుష్ట పర్యవసాయము వెంటనే కనబడకున్నను నిదానముపై కనబడి తీరును. హిందూ ముసల్మాను విద్యావంతుల మనస్సులు కొన్ని యేండ్లనుండి నిర్మలములుగా లేనందున మన రాష్ట్రమున కెంతయో ప్రతిష్ఠాభంగ మిదివరకే కలిగిన విషయము అందరికిని తెలియనే తెలియును. కావున నికనైనను నుభయ సంఘములవారు మన ప్రియమైన యేలికయొక్కయు రాష్ట్రముయొక్కయు నిత్యాభివృద్ధిని మనమునం దిడికొని హిందూ ముసల్మానులు పూర్వమువలెనే నిజమైన సోదర భావముతో మెలగుచుండునట్లు చేయు ప్రయత్నములన్నియు చేయుదురని మేము కోరుచున్నాము.

స్వీకారము

..ఏలూరు [illegible] సంరక్షణ సమితి వార్షిక కార్యాచరణ మానము ప్రథమ, ద్వితీయ, తృతీయ, గ్రంథము” లనునవి కృతజ్ఞతతో నందుకొనినాము.

పూర్ణా అల్లరులు

